క్లుప్తంగా

ఎస్‌ఐకి సన్మానం



ఖిల్లాఘనపురం: స్థానిక ఎస్‌ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీహరిని బుధవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు మున్నూరు జయకర్, జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్‌ఐను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మేలు చేయడంలో తామంతా వెన్నంటి ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చెన్నయ్య, నరేందర్‌గౌడ్, కృష్ణయ్య, గోవింద్, దేవిజానాయక్, అజీమ్, ప్రతాప్, లింగస్వామి, గౌస్, రవిందర్‌గౌడు, తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు..



పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): రేవల్లి పోలీస్‌స్టేషన్ నుంచి స్థానిక పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన కానిస్టేబుల్ వాసుదేవుడును ఎస్‌ఐ కేటీ మల్లేష్ ఆధ్వర్యంలో మండల యూత్ నాయకులు వసంతరావు, రాజు, రాఘవేంద్ర, గంగాధర్, శివ, సాయినందన్, రాజేష్, గణేష్ సన్మానించారు.

అదుపుతప్పి లారీ బోల్తా




కొత్తకోట: మండలంలోని పాలెం సమీపంలో ఎన్‌హెచ్44పై లారీ అదుపు తప్పి బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి సిమెంట్ సీట్స్‌తో కర్నూల్ వైపు వెళ్తున్న లారీ బుధవారం మధ్యాహ్నం పాలెం బ్రిడ్జి సమీపంలో ఎన్‌హెచ్44పై ప్రమాదవశాత్తు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. లారీ డ్రైవర్ ముజఫర్, క్లీనర్ బాదర్‌కు ఎలాంటి గాయాలు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



వనపర్తి క్రైం: సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఓలియం ఎంబీ చర్చి మైదానంలో ఏర్పాటు చేసిన టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను బుధవారం వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఎంబీ ప్రాపర్టీ డైరెక్టర్ అనురాధ ప్రారంభించారు. తొలిమ్యాచ్‌లో వినయ్ టీం, ఐసీ టైగర్స్ తలపడగా.. ఐసీ టైగర్స్ విజేతగా నిలిచింది. రెండో మ్యాచ్‌లో వీబీసీ 11, రాయినిపల్లి జట్లు తలపడగా రాయినిపల్లి జట్టు విజేతగా నిలిచినట్లు ఆర్గనైజర్ సునీల్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహేష్, నాయకులు ఆవుల రమేష్, నీలస్వామి, సుకన్య, జయనంద్ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి గేయాలపై విద్యార్థులకు శిక్షణ



కొత్తకోట రూరల్ (పెద్దమందడి): మండలంలోని మనిగిళ్ల జెడ్పీహెచ్‌లో విద్యార్థులకు 'అక్షర దీపం' కార్యక్రమంలో భాగంగా 15రోజుల పాటు దేశభక్తి గేయాలపై శిక్షణ ఇచ్చినట్లు ప్రముఖ సంగీత మాస్టర్ పాండురంగయ్య తెలిపారు. బుధవారం ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు దేశభక్తి గేయాలపై శిక్షణ ఇవ్వడంతో పాటు కీబోర్డుతో పాటలు పాడించినట్లు మాస్టర్ తెలిపారు. ఈ గేయాల ద్వారా విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించవచ్చని, ప్రతి విద్యార్థి దేశభక్తి గేయాలను నేర్చుకోవాలని హెచ్‌ఎం శంకర్‌గౌడ్ సూచించారు. అనంతరం సంగత మాస్టర్ పాండురంగయ్యను విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సత్కరించారు.

సమాచారం హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడిగా గోపి

ఖిల్లాఘనపురం: సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గోపి ముదిరాజ్‌ను రాష్ట్ర కన్వీనర్ విజయ్‌కుమార్ ఎంపిక చేసినట్లు ఆయన బుధవారం తెలిపారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను విధిగా భావిస్తానన్నారు. చట్టాల గురించి ప్రజలకు వివరించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.



ముందరితండాలో..



నాచారంపేటలో..



వనపర్తిలో..

గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్

సాక్షి, నెట్‌వర్క్: గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ జయంతిని జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గిరిజనులు సంత్ సేవాలాల్ విగ్రహాలు, చిత్రపటాలకు ఘనంగా పూజలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు ప్రధాన కూడళ్లలో సేవాలాల్ చిత్రపటాలను ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. గిరిజన యువత పుర వీధుల గుండా ర్యాలీలు నిర్వహించడంతో పాటు మహిళల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ తమకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు మేఘారెడ్డి, కృష్ణనాయక్, గుంత మౌనిక, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యనాయక్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, బీజేపీ గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపీనాయక్, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, రామ్మోహన్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్, జాత్రునాయక్, సర్పంచ్‌లు ఆకుల శ్రీను, పీనానాయక్, గోపాల్ నాయక్, తుకారాంనాయక్, శిల్పనాయక్, రంగానాయక్, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్ ధామ్‌సింగ్ పాల్గొన్నారు.



అన్నారంతండాలో సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గిరిజనులు



ఖిల్లాఘనపురంలో..



చంద్రనాయక్‌తండాలో..



బాలకిష్టాపూర్‌లో..



నాటవెళ్లిపెద్దతండాలో..

చెరువు పరిసరాల్లో మెడికల్ వ్యర్థాలు



పాన్‌గల్: మండల కేంద్రంలోని పాల్కి చెరువు సమీపంలో వ్యర్థపదార్థాలు పారవేయడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని పలువురు వాపోతున్నారు. ఆస్పత్రుల్లో ఉపయోగించిన నిడిల్స్, సెలన్ బాటిల్స్, మందులకు సంబంధించిన ఖాళీ డబ్బాలతో కూడిన వ్యర్థ పదార్థాలను చెరువు పరిసరాల్లో పారవేశారు. చెరువు నీటి సమీపంలో ఈ వ్యర్థపదార్థాలు పారవేయడంతో చెరువు పరిసరాలల్లో సంచరించే వారికి, పశువుల కాపారులకు, రైతులకు ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఇక్కడ పారవేసిన వ్యర్థపదార్థాలు గ్రామంలోని ప్రైవేట్ ఆస్పత్రులకు సంబంధించినవా? లేక పీహెచ్‌సీకి సంబంధించిన వ్యర్థపదార్థాలా అని విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చాకల్‌పల్లి వాసికి డాక్టరేట్



గోపాల్‌పేట: మండలంలోని చాకల్‌పల్లికి చెందిన బీరం హిమబిందు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ మంజుల పర్యవేక్షణలో బయో రసాయన శాస్త్రంలో గర్భాశయ వ్యాధులు అనే అంశంపై పరిశోధన చేయడంతో డాక్టరేట్ అందుకున్నట్లు హిమబిందు తెలిపారు. డాక్టరేట్ సాధించడంతో హిమబిందును స్థానిక అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమం

వీపనగండ్ల: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు అన్నారు. బుధవారం వల్లభాపురంతండా పంచాయతీలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పేదలకు అందిచనున్న పథకాల గురించి గిరిజనులకు అవగాహన కల్పించారు. అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇస్తానని, బంజారా భవన్ నిర్మిస్తామని చెప్పి గిరిజనులను మోసం చేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.రెండు లక్షల రుణమాఫీ, ధరణి పోర్టల్ రద్దు, రైతు బంధు ద్వారా ఎకరాకు రూ.15వేలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలవుతాయన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బీరయ్య యాదవ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నర్సింహాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండల కేంద్రంలోని పలువురు అనారోగ్యానికి గురికాగా బాధిత కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అభిలాష్‌రావు బుధవారం పరామర్శించి మెరుగైన వైద్యం కోసం కాంగ్రెస్ పార్టీ తరఫున కొంత ఆర్థికసాయం అందజేశారు. వార్డు సభ్యుడు ఎల్లయ్య కుమారుడు అశోక్ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీది కుర్మయ్యలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో బీరయ్య యాదవ్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అభిలాష్‌రావు

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్సీ ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఆత్మకూర్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రొఫెసర్ వినయబాబుకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి అధిక మెజార్టీతో గెలిపించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు వీరన్న అన్నారు. బుధవారం ఆత్మకూర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద భోజన విరామంలో వినయబాబుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, మద్దిలేటి, రాజేశ్వరి, ఆదాం, అక్తర్‌పాష, ఆసియబేగం, చంద్రకళ, సుశీల, శ్యాంప్రసాద్, సురేష్, నాగిరెడ్డి, స్వరూప, స్వప్న ఉన్నారు.

ఏవీఎన్ రెడ్డికే మద్దతు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థి ఏవీఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూర్, అమరచింత మండలాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వగ్గు ఉమాశంకర్, కందాపురం బాలరాజు, జన్నుభాస్కర్, వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



పాన్‌గల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి బుధవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా అనిత, డీఈఓగా మేఘమాల, హెచ్‌ఎంగా సానియాతో పాటు 40 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల జీహెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

416 మందికి కంటి పరీక్షలు

పాన్‌గల్: బుసిరెడ్డిపల్లి, కేతేపల్లి, బహుదూర్‌గూడెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో 416 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. బహుదూర్‌గూడెం కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి సందర్శించారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

గోపాల్‌పేట: మండలంలోని బుద్దారంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పద్మ, జెడ్పీటీసీ భార్గవి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీదేవి, శ్రావన్‌కుమార్, విష్ణు, శేఖర్, ఎంపీడీఓ ఉసేనప్ప, క్లైవిన్‌మార్క్, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): జానంపేట పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమణి, డాక్టర్ రాముడు ప్రారంభించారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో వైద్యాధికారి వంశీకృష్ణ, వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మొత్తం 241 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సౌజన్యలత తెలిపారు.

ఎయిడ్స్ నియంత్రణపై కళాజాతా



గోపాల్‌పేట: ప్రతిఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండి దానిని నివారించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని వెన్నెల సాంస్కృతిక అకాడమీ కళాకారులు అన్నారు. బుధవారం వారు మండలంలోని పొలికెపాడులో కళాజాతా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రజని, పంచాయతీ కార్యదర్శి జానకి, చైల్డ్‌ఫండ్ ఇండియా శివాని, కళాజాత బృందం సభ్యులు నర్సింహ, జనార్దన్, యాదగిరి, వెంకటేష్, చెన్నయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలు సంరక్షించాలి

పాన్‌గల్: వేసవి కాలం దృష్ట్యా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా క్రమం తప్పకుండా నీటిని పడుతూ, మొక్కలకు నీడ ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని బహుదూర్‌గూడెంలోని నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలని, ఎండిన మొక్కల స్థానంలో కొత్త వాటిని పెంచాలన్నారు. గ్రామ చెరువు పరిసరాల్లో ఉపాధి కూలీలతో సాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. చెరువు కట్టపై ఏపుగా పెరిగిన కంప చెట్లను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ విష్ణునాయుడు, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



భూత్‌కూర్‌లో యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చీర్ల నర్సింహ



ఘనపురంలో మాట్లాడుతున్న అనుజ్ఞారెడ్డి

ఖిల్లాఘనపురం: రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి పాలన సాగిస్తోందని బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని వెంకటాంపల్లిలో శక్తికేంద్రం ఇన్‌చార్జ్, పార్టీ యువమోర్చా మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని కిరాణా కొట్లు మద్యం దుకాణాలను తలపిస్తున్నాయని.. ప్రజలను తాగుడుకు బానిసలుగా మార్చి దోచుకుంటున్నారని చెప్పారు. ఇష్టానుసారంగా విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలపై భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ రైతుల కోసం రాయితీపై ఎరువులు అందిస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయకుండా సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో రామరాజ్యం రావాలంటే బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపినాయక్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆశన్న, మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఉపాధ్యక్షుడు రాంచందర్, యువమోర్చా ప్రధానకార్యదర్శి పురుషోత్తం, బూత్ అధ్యక్షుడు భరత్ పాల్గొన్నారు.

గోపాల్‌పేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై బీజేపీ కార్యకర్తలు అవగాహన కలిగి ఉండి ప్రజలకు వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ సమన్వయ కర్త బుద్ధన్నతో కలిసి మంగళవారం రాత్రి చాకల్‌పల్లి, బుధవారం ఉదయం ఏదుట్ల గ్రామాల్లో 'ప్రజాగోస బీజేపీ భరోసా' అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు బూత్ శక్తి కేంద్రాల కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్, సీసీరోడ్లు, వైకుంఠధామాలు, ఎల్‌ఈడీ బల్బులు, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన్ పథకం ద్వారా మంజూరు అయిన ఇళ్లు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో నారాయణయాదవ్, తిరుపతిరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

కొత్తకోట: మండలంలోని భూత్‌కూర్‌లో వివిధ పార్టీలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీలో చేరుతున్న వారికి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చీర్ల నర్సింహ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ పాలనను చూసి యువత ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఎస్సీమోర్చ అధ్యక్షుడు మొగిలి, శ్రీరామ్ ఉన్నారు.

బ్రహ్మకుమారి నిలయంలో శివరాత్రి ఉత్సవాలు



వనపర్తి క్రైం: మహాశివరాత్రి ఉత్సవాలను బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి నిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటీశ్రీధర్ ఉత్సవాల్లో పాల్గొని శివ ధ్వజారోహణ చేసి శివలింగానికి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆవుల రమేష్, ఉంగ్లం తిరుమల్, శోభారాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వరిలో తెగుళ్ల నివారణకు చర్యలు



ఆత్మకూర్: వరి పంటకు సోకే తెగుళ్ల నివారణకు రైతులు వ్యవసాయ అధికారులు సూచించిన మందులు వాడి అధిక దిగుబడులు సాధించాలని ఏఓ వినయ్‌కుమార్, మండల విస్తరణ అధికారి సింధూజ సూచించారు. బుధవారం మండలంలోని ఆరేపల్లిలో రైతులు సాగుచేస్తున్న వరి పంటలను పరిశీలించారు. పంటకు సల్ఫైడ్ దుష్ప్రభావంతో జింకులోపం, కాండం తొలుచు పురుగు ప్రభావం వల్ల పంటల్లో ఎదుగుదల తగ్గిందన్నారు. రైతుల సందేహాలకు కార్యాలయంలో తమను సంప్రదించాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించొద్దు



ఖిల్లాఘనపురం: వాహనదారులు మద్యం సేవించి రోడ్డెక్కితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తేమని ఎస్‌ఐ శ్రీహరి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వాహనాలదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బుధవారం రాత్రి రెండు కేసులు నమోదు చేశామన్నారు. మండలంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రతిని రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడతామన్నారు.